క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



ధన్వాడ: మండలంలోని హన్మన్‌పల్లిలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పద్మీబాయి, సర్పంచ్ గోవింద్‌నాయక్ ప్రారంభించారు. రైతులు వినియోగించుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాఘవేందర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూర్ ఎస్‌ఐగా రమేష్



ఊట్కూర్: నూతన ఎస్‌ఐగా యం. రమేష్ సోమవారం ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ కార్యాలయం వీఆర్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాములు ఎస్పీ కార్యాలయానికి బదిలిపై వెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటు శాంతిభద్రతలు కాపాడేందుకు కృషిచేస్తానని తెలిపారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



మాగనూర్: కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం నేరడగంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి ప్రారంభించారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది. గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని ఓబ్లాపూర్ లో సోమవారం జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వైద్య సిబ్బంది డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో కంటి చికిత్స శిబిరం

మక్తల్: పట్టణంలో లయన్స్ క్లబ్ బీమా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం సోమవారం నిర్వహించారు. 120 మందికి కంటి పరీక్షలు చేయగా 70 మందికి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శ్రీనివాసులు, అంబదాస్, రమేస్, డీపీచారీ, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేత

మక్తల్: జిల్లా కేంద్రంలోని వేసవి శిబిరంలో సోమవారం క్రీడాకారులకు సామగ్రిని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణామచారి చేతుల మీదుగా అందజేశారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశ్రాంత పీఈటీ గోపాలం తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఊట్కూర్: పట్టణ వీరశైవ లింగాయత్ బలిజ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం అధ్యక్షుడు వడ్డేమాన్ ప్రభులింగం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా జగదీష్, ప్రధాన కార్యదర్శిగా సజ్జన్ నీల్‌రాజ్, సహాయ కార్యదర్శిగా కోరి పవన్ కుమార్ తదితరులు ఎన్నికయ్యారని వివరించారు.

వైభవంగా బండారు ఉత్సవాలు



మాగనూర్: ఐదేళ్లకోసారి నిర్వహించే వర్కూర్ బీరప్ప బండారోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, నాయకులు వేడుకల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరిని కురువ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆనంద్‌గౌడ్, వర్కూర్ సర్పంచ్ నిర్మలమ్మ, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, మాజీ సర్పంచ్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

నారాయణపేట రూరల్ : పాఠశాల స్థాయి నుంచే చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శిశుమందిర్‌స్కూల్‌లో తపస్ ఆధ్వర్యంలో 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 10 రోజుల పాటు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో గుంపుబాలరాజు, నర్సింహా, భరత్, విశ్వనాథ్‌రెడ్డి, సురేష్, ప్రభాకర్, భాస్కర్‌రెడ్డి, కుర్మయ్య, కనకప్ప, శ్రీనివాస్, శ్రీనాథ్, కృష్ణ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా కేంద్రంలోని మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బి. రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నర్సింహులు, డివిజన్ నాయకులు ప్రశాంత్, చెన్నారెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న నాయకులు

- నారాయణపేటలో ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు కండక్టర్లు, మెకానిక్‌లు, బస్టాండు ఎదురుగా ఆటో యూనియన్ నాయకులు, ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో విద్యుత్ కార్మికులు ఎర్రజెండాను ఎగరవేశారు. అదేవిధంగా సీఐటీయూ, పీవైఎల్, పీడీఎస్‌యూ, సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా, ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- మక్తల్‌లో మేడే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు కిరణ్, వెంకట్ రాంరెడ్డి, కర్రెం కృష్ణ, ఛట్నో, నర్సిములు ఈశ్వరయ్య, గోవిందురాజు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అంబదాస్, జైపాల్‌రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్‌లో కార్మికురాలు సత్యమ్మకు 20 కేజీల బియ్యం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు భూత్పూర్ పాండు అందజేశారు.
- కోస్గి శివాజీ చౌరస్తాలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వేర్వేరుగా జెండావిష్కరణ చేశారు. నాయకులు గోపాల్, నర్సిములు, సుభాష్, బస్వరాజ్, వెంకట్ పాల్గొన్నారు. విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో విద్యుత్ కార్మికులు అరుణ్, మహమూద్, వెంకట్‌రెడ్డి, అశోక్, మల్కయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.
- మరికల్‌లో మేడే సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు శ్రీనివాస్, గోపి, వెంకటేష్, చిన్నబాలు, రవి, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.
- నర్వలో నిర్వహించిన వేడుకల్లో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, వివిధ సంఘాల నాయకులు గొల్ల రాంచంద్రి, నర్సిములుగౌడ్, పెద్దింటి ఆంజనేయులు, గుడిసె వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.
- ఊట్కూర్ మండలంలోని బిజ్వార్, అవుసలోనిపల్లి, పెద్దపొర్ల, అమీన్‌పూర్, పగిడిమారి, వల్లంపల్లి, ఊట్కూర్ తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి సలీం, వివిధ సంఘాల నాయకులు చెన్నప్ప, సిద్దు, కనకరాయుడు, కూతల్ నాగేశ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
- మాగనూర్ బస్టాండ్ చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ నాయకులు ఆంజనేయులు, సీపీఎం సీనియర్ నాయకులు భరత్‌కుమార్, డివైఎఫ్ఐ నాయకులు నరేష్, సురేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.
- ధన్వాడలో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు కృష్ణయ్య, కార్మికులు పటేల్ నర్సిములు, శంకర్, లక్ష్మణ్, బాలకృష్ణ, ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.
- మద్దూరు అంబేద్కర్ చౌరస్తాలో ఐఎఫ్‌టీయూ, వివేకానంద చౌరస్తాలో సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు నర్సిములు, హన్మంతు, అశోక్, కొండన్న, రాములు, వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో ర్యాలీ..



మాగనూర్‌లో మేడే వేడుకలో నాయకులు, కార్మికులు



మరికల్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్మికులు



మక్తల్‌లో..



కోస్గిలో..



మద్దూర్‌లో..



నర్వలో మేడే ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు



పాతపల్లిలో ర్యాలీ

3న గద్వాలకు బస్సు ప్రారంభం

మక్తల్: కర్ని, అనుగొండ, ముస్టిపల్లి, పెద్దకడ్మూర్ మీదుగా మక్తల్ నుంచి గద్వాలకు 3న బస్సు ప్రారంభించనున్నట్లు ముస్టిపల్లి సర్పంచ్ విజయలక్ష్మి సోమవారం తెలిపారు. విద్యార్థులకు సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నీరా కేఫ్ ప్రారంభానికి తరలిరండి

నర్వ: హైదరాబాద్‌లో నెక్లెస్‌రోడ్‌లో ఈ నెల 3న నీరా కేఫ్ ప్రారంభోత్సవానికి మండలం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని మండల గౌడ సంఘం నాయకులు లక్ష్మణ్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రులు కేటీఆర్, వి. శ్రీనివాస్‌గౌడ్‌లు కేఫ్ ప్రారంభించనున్నట్లు వివరించారు.

నేడు గార్లపహాడ్‌లో వంటావార్పు

కోయిల్‌కొండ: మండలంలోని గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని చేపట్టిన రిలేదీక్షలు 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున మంగళవారం వంట వార్పు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జేఏసీ కన్వీనర్ రాము నాయక్ తెలిపారు. 15గ్రామాల ప్రజలు గార్లపహాడ్‌ను మండలం చేయాలని మద్దతు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు రావాలని ఆయన కోరారు.

'దళితబంధు రాబందులను బహిష్కరించాలి'

మహబూబ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం దళితుల బంధు పేరుతో ప్రతీ నియోజకవర్గంలో వందమందికి రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేయడం హర్షించదగ్గ విషయమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు ఎమ్మెల్యేలు దళితబంధు పథకం కింద ఇచ్చిన రూ. 10 లక్షలలో కమీషన్ పేరుతో రూ. 3 లక్షలు వసూలు చేశారని సీఎం కేసీఆర్ స్వయంగా చేప్పారని, అలాంటి రాబందు ఎమ్మెల్యేలను చట్ట సభల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని కోరారు.

వేసవి క్రీడా శిబిరం ప్రారంభం



కాన్‌కుర్తి క్రీడా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

దామరగిద్ద: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి, పీఈటీ వెంకటప్ప అన్నారు. సోమవారం మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్ఎంసీ చైర్మన్ నర్సింహులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ధన్వాడ: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని యంనోనిపల్లిలో సోమవారం క్రీడా సామగ్రి అందజేసి మాట్లాడారు. క్రీడాకారులు వినియోగించుకోవాలని సూచించారు.

వేసవి శిక్షణ

మద్దూరు: ప్రభుత్వం తరపున నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి కృష్ణామాచారీ సూచించారు. సోమవారం మండలంలోని పెదిరిపాడ్ ఉన్నత పాఠశాల అవరణలో ఖోఖో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బాలప్ప, వైస్‌ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ మణివర్ధన్‌రెడ్డి, ఖోఖో కోచ్‌లు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి సోమవారం ఊట్కూర్‌లో ప్రారంభించారు. పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు యం.లక్ష్మారెడ్డి, జగదీశ్‌గౌడ్, అరుణ్, నరేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'రాబోయేది బహుజన రాజ్యమే'

నారాయణపేట టౌన్‌: తెలంగాణలో రాబోయేది బహుజన రాజ్యమేనని బీఎస్పీ నియోజవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని సోమవారం కోరారు. ఈ సందర్భంగా సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు హన్మంతు, సందుల రాజు, గోవింద్, రాములు, శ్రీను, మోహన్, వెంకటేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు 'పేట' విద్యార్థులు

నారాయణపేట రూరల్ : స్థానిక సీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రంగారెడ్డి తెలిపారు. సోమవారం వారిని కళాశాల ఆవరణలో అభినందించి మాట్లాడారు. కళాశాలలో పరిశోధన, సృజనాత్మకతను పెంపొందించడానికి స్టూడెంట్ ప్రాజెక్టు పోటీలను నిర్వహిస్తారని, జంతు, భౌతికశాస్త్రం, కంప్యూటర్ తదితర విభాగాల్లో వినూత్నమైన ప్రాజెక్టులను తయారు చేసిన వాటిని ఎంపిక చేశామన్నారు. నారాయణగౌడ్, రియాజ్‌ఖాన్, విద్యశ్రీ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రంగారెడ్డి

పోలీసు 'ప్రజావాణి'కి 6 ఫిర్యాదులు

నారాయణపేట రూరల్ : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదు దారులతో ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు నేరుగా మాట్లాడి, వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత ఎస్ఐలకు బదిలీ చేసి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భూసమస్యలు, సివిల్ కేసుల విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100, 112లను సంప్రదించాలని సూచించారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

కళలకు నిలయం బాలకేంద్రం

నారాయణపేట రూరల్ : అంతరించి పోతున్న భారతీయ కళలకు పునరుజ్జీవాన్ని బాలకేంద్రం పోస్తుందని బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారీ అన్నారు. పట్టణంలోని బాలకేంద్రంలో జరుగుతున్న శిక్షణ తరగతులను సోమవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, జ్ఞానామృత, శంకర్, గోపాల్, రమణ పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌కు సన్మానం



కోస్గి: మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శశిధర్‌కు సోమవారం చైర్ పర్సన్ మ్యాకల శిరీషతోపాటు కౌన్సిలర్లు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్‌ను పూల మాలలు, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేష్, కోఆప్షన్ మెంబర్ గందె ఓంప్రకాష్‌తోపాటు మ్యాకల రాజేష్ ఉన్నారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం



మరికల్: కరాటే నేర్చుకోవడం వల్ల బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సర్పంచ్ గోవర్ధన్, యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ అన్నారు. మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో సోమవారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కరాటే శిక్షణ తర గతులను ప్రారంభించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరాటే మాస్టర్లు శ్రీను, రవిచంద్ర, ఎంపీటీసీ గోపాల్, రాఘవేంద్ర, రాజేష్, హరిప్రసాద్, లక్ష్మయ్య, శేఖర్ పాల్గొన్నారు.

నోట్లో ఆకులతో సమ్మె



మక్తల్: పట్టణంలో చేపట్టిన వీఏఏల దీక్ష సోమవారంతో 15వ రోజుకు చేరింది. సీఐటీయూ జిల్లా కన్వీనర్ వెంకట్ రాంరెడ్డి మద్దతు పలికారు. అధ్యక్షుడు బాలయ్య, కార్యదర్శి రాంరెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలో వీఏఏల సమ్మె కొనసాగుతోంది. సోమవారం వీఏఏలు నోట్లో చెట్ల ఆకులు పెట్టుకుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు పూంజనూర్ బాబు, కార్యదర్శి విష్ణు, కోశాధికారి రఘు, మారుతి, వరలక్ష్మి, మహేశ్వరమ్మ, రవి, వెంకటమ్మ, భాగ్యమ్మ, పావని, కరెప్ప , అనసూయ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ : మహిళకు తీవ్ర గాయాలు

మక్తల్: లారీ ఢీ కొని మహిళ గాయపడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రోడ్డుపై మక్తల్‌కు చెందిన ఎల్లమ్మ(45)ను హైదరాబాద్ నుంచి రాయిచూర్ వెళ్తున్న లారీ ఢీ కొంది. ఘటనలో ఆమెకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో వెంటనే మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

కోస్గి: సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని ఎంపీపీ మధుకర్ రావు, జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పని చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు సర్వ సభ్య సమావేశంలో ఫిర్యాదు చేయడంతో మాట్లాడారు. మధుకర్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాకపోవడంతో తూతూమంత్రంగా సమావేశం సాగింది. అధికారులు నివేదికలు చదవగా పలువురు సర్పంచులు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. తాగునీరు అందడం లేదని వారంలో రెండు రోజులే ఇస్తున్నారని, ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సర్జఖాన్‌పేట, తోగాపూర్, బలభద్రాయపల్లి గ్రామాల సర్పంచులు వాపోయారు. వెంటనే పరిష్కరించి తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. సర్జఖాన్‌పేటలో విద్యుత్ అంతరాయంపై సర్పంచ్ హరీష్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశాల నిర్వహణపై సర్పంచులకు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వడం లేదని సీడీపీఓకు ఫిర్యాదు చేయగా ఇకపై సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైస్ ఎంపీపీ సాయిలు, ఎంపీడీఓ వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డితోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ఏఈలు పాల్గొన్నారు.



సమావేశంలో నివేదిక చదువుతున్న అధికారి

పంట నష్ట పరిహారం అందించాలని వినతి

నారాయణపేట టౌన్ : అకాల వర్షం కారణంగా పంటలు వేసిన రైతులు నష్టపోయారని వారికి పరిహారం అందించాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఏవో నర్సింగ్ రావుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్, దామరగిద్ద మండల అధ్యక్షుడు మల్లికార్జున్, కోస్గి మండల అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న నాయకులు

కళ్లకు గంతలతో కార్యదర్శుల నిరసన

మాగనూర్: మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె సాగుతోంది. సోమవారం కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు కిశోర్ రాజు, రవికుమార్ పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలో చేపట్టిన సమ్మెకు సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, కతలప్ప, శాంతమ్మ, సుశీలమ్మ, మాణిక్యమ్మ, రవీందర్‌రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. అచ్యుతానంద్, సునీత, మంజుల, సుమలత, అమర్‌నాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

మక్తల్: మండలం చేపట్టిన సమ్మెలో అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మధు, రవికుమార్ పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : సచివాలయ ప్రారంభం సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ సీఎం కేసీఆర్ తొలి సంతకం చేయడం స్వాగతిస్తున్నామని, అలాగే జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను సైతం రెగ్యులర్ చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ప్లకార్డులు చేతబట్టి సోమవారం ధర్నా కొనసాగించారు. వీరికి పీవైఎల్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యదర్శులు జ్యోతి, శివకుమార్, బబిత, అనురాధ, నవిత, శ్రీనివాస్, బస్వరాజ్, రాములు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో కళ్లకు గంతలతో సమ్మెలో పాల్గొన్న కార్మికులు

జీపీ కార్యాలయానికి తాళం వేసిన సర్పంచ్

నారాయణపేట రూరల్ : పంచాయతీ పాలకురాలు (సర్పంచ్) తన జీపీ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన ఘటనిది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోటకొండ సర్పంచ్ విజయలక్ష్మి సోమవారం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన ధర్నాకు మద్దతు పలుకుతూ కార్యాలయ కార్యకలాలపాలను బహిష్కరించారు. భవనం గేట్‌కు తాళం వేశారు. పీవైఎల్ నాయకులు నర్సింహా, ప్రతాప్, కోఆప్షన్ సభ్యులు యాదగిరితో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. రాములు, సలీం, ఇస్మాయిల్, అశోక్, రాంచందర్, రాఘవేంద్ర, నర్సింహా, కిష్టప్ప, సాయిలు, అంజిలప్ప, చంద్రప్ప పాల్గొన్నారు.

అగ్నివీరులకు ఉచిత శిక్షణ ప్రారంభం

నారాయణపేట రూరల్ : వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీలలో ఉద్యోగాలు పొందాలనుకునే వారికి ఫిజికల్ శిక్షణను ఉచితంగా అందిస్తున్నట్లు డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక మినీ స్టేడియం శిబిరాన్ని ప్రారంభించారు. ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలోని యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9086271418ను సంప్రదించాలన్నారు.